L V Prasad Eye Institute

So that all may see

పత్రికా ప్రకటన

# దృష్టి మాంద్యం మరియు అంధత్వం ఉన్నవారికి సహాయక సాంకేతికత ప్రదర్శన నిర్వహిస్తున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

*సంయోజిత సమాజాన్ని ప్రోత్సహించే దిశలో ఒక కార్యక్రమం*

*ప్రపంచ సులభతా అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎల్విపిఇఐ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రిహాబిలిటేషన్ దృష్టి మాంద్యం మరియు దృష్టి వైకల్యమున్న వారికి అందుబాటులో ఉన్న సహాయక సాంకేతికతగురించి అవగాహన కల్పిస్తున్నది*

**మే 18, 2022, హైదరాబాద్:** వైకల్యాలున్నవారు ఒక నాణ్యమైన, స్వతంత్ర జీవితాన్ని గడపడానికి సహాయపడగల సహాయక సాంకేతికత అందుబాటుగురించి అవగాహన కల్పించడానికి మరియు **గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్నెస్ డే** (జిఎఎడి) పురస్కరించుకుని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 2022 మే 19వ తేదీన ఒక **సహాయక సాంకేతికత ప్రదర్శన** నిర్వహిస్తున్నది.ఎల్విపిఇఐ **ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్** నిర్వహిస్తున్న ప్రదర్శనలో అనేక సహాయక సాంకేతిక ఉత్పత్తులు ప్రదర్శింపబడతాయి. ఇవి డిజిటల్, వెబ్, సాఫ్ట్వేర్, మొబైల్ మరియు మౌలిక వసతుల అందుబాటును ప్రోత్సహిస్తూ, దృష్టి వైకల్యాలు ఉన్నవారు సమాజ ప్రధాన స్రవంతిలో సమీకృతమవడంలో సహాయపడతాయి.

"సమీకృతం దిశలో ఎదురయ్యే అనేక సవాళ్ళలో బహిరంగ ప్రదేశాల సౌలభ్యత దృష్టి వైకల్యం ఉన్నవారికి అతి పెద్ద సవాలు. డిజిటల్ లేబుల్ టాగులు 'స్పేస్ ఫెల్ట్' లేఅవుట్ ఆడియో వివరణను ఇవ్వడంద్వారా ఈ కీలక సమస్యను పరిష్కరించి, మార్గనిర్దేశకంలో సహాయపడుతూ, మౌలిక వసతుల అందుబాటును సులభతరం చేస్తుంది. దృష్టి వైకల్యమున్నవారు ఒక గౌరవప్రదమైన జీవితం గడపగల సమీకృత సమాజాన్ని ప్రోత్సహించే దిశలో ఈ సాంకేతికత ఒక ముఖ్యమైన చొరవ," అన్నారు డా బ్యూలా క్రిస్టీ, అధిపతి, ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

హైదరాబాదులోని ఎల్విపిఇఐ బంజారా హిల్స్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ ఒక రోజు ప్రదర్శనలో 'స్పేస్ ఫెల్ట్' సాంకేతికత ప్రత్యక్ష అనుభవాన్ని మరియు ఇతర సహాయక సాంకేతికతలకు ఒక పరిచయం పొందడానికి ఒక గైడెడ్ టూర్ ఉంటుంది.

ప్రసార మాధ్యమాలలోని స్నేహితులకు ప్రదర్శన మే 19వ తేదీ సాయంత్రం 3.30 నుంచి 4.30వరకూ తెరిచి ఉంచబడుతుంది.

దృష్టి వైకల్యం పిల్లలు మరియు పెద్దలలో కోల్పోయిన విద్యా మరియు ఉద్యోగ అవకాశాలు, వ్యక్తులు, కుటుంబాలు, మరియు సమాజాలు ఆర్థిక లాభం పోగొట్టుకోవడం, మరియు జీవననాణ్యం బలహీనపడటంవంటి తక్షణ మరియు దీర్ఘకాలిక పరిణామాలను కలిగించవచ్చు. దురదృష్టవశాత్తూ, ప్రపంచంలోని దృష్టి వైకల్యాలున్నవారిలో 90% భారతదేశంవంటి వనరుల లేమిగల దేశాలలో ఉన్నారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1992లో దృష్టి పునరావాస సేవలను ప్రారంభించింది. అంచనా వేయడం మరియు దృష్టి మాంద్య పరికరాలను ఇవ్వడంనుంచి నిర్వహణ సామర్థ్యం గరిష్ట స్థాయికి చేరుకునేటట్లు దృష్టి మాంద్యం మరియు అంధత్వం ఉన్నవారికి శిక్షణ ఇవ్వడంద్వారా సాంఘిక, విద్యా, మరియు వృత్తిపర పునరావాసంవరకూ సమగ్ర సంరక్షణను అందిస్తున్నది. ఎల్విపిఇఐ సమాజంలోని అన్ని వయసుల మరియు ఆర్థిక స్థాయిలలోని దృష్టి మాంద్యం మరియు అంధత్వం ఉన్న 2 లక్షలకు పైగా వ్యక్తులకు విజయవంతంగా పునరావాసం కల్పించింది. చెల్లించలేనివారికి ఈ సేవలు ఉచితంగా ఇవ్వబడతాయి. ఈ సేవలు ఎల్విపిఇఐ గ్రామీణ నేత్ర సంరక్షణా వ్యవస్థలో ఒక అంతర్గత భాగంకూడా.

దీని సంబంధిత ప్రశ్నలకు స్పందించడానికి ఎల్విపిఇఐకి ఒక హెల్ప్ లైన్ 040-68102841/42 ఉందికూడా.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.